Reg. No. M. 2580. శ్రీయుత

సంవత్సర చందా రు ౪ లు.



నెల్లూరు జిల్లా జమీందారీ రైతు సంఘ పక్షమున ప్రకటింపబడు వారపత్రిక.

సంపుటము ౧. | శనివారము ౧౭—౧౦—౧౯౩౧ నెల్లూరు | సంచిక ౨౭.

రైతుల బలమే సంఘబలము

జమీందారి రైతుకు జవాహర్‌లాల్ నెహ్రూ ఆశీస్సులు.

ఆంధ్ర జమీందారీ రైతు సంఘ కార్యదర్శి వెంకటేశ్వర శర్మగారి లేఖ.
పండిత నెహ్రూగారి ప్రత్యుత్తరము.

శర్మగారు ఎ. ల్యా. అక్టు లోపములను, జమీందారుల దుర్నయములు వివరించిరి. నెహ్రూగారు రైతులనుద్బోధించుచు, సంఘముల నేర్పరుచవలయుననియు, స్వాతంత్ర్యాపేక్షను కలిగి యుండవలయుననుచున్నారు. రైతులకు కడపటి అస్త్రము పన్నుల నిరాకరణమని పండితుడు వ్రాయుచున్నారు.

శ్రీయుత పండిత జవాహర్‌లాల్ నెహ్రూగారికి ఆంధ్ర జమీందారీ రైతు సంఘ కార్యదర్శి వెంకటేశ్వర శర్మగారు ఇట్లు లేఖ వ్రాసిరి :—

మహాశయా,

ఈ ప్రాంతమందలి జమీందారుల క్రింద రైతులు అనుభవించు బాధలను గమనించి శ్రద్ధ వహించినందులకు వందనములు. సెప్టెంబరు మాసమున వెంకటగిరిలో జరిగిన సభలలో మీరు పాల్గొన్నందునను ఆంధ్ర జమీందారీ రైతు సంఘ కార్యదర్శి నగుట చేతను అచట జరిగిన స[illegible]ల మాట నివేదించుట నా విధియని మీకు వ్రా[illegible]చున్నాను. దీనిపై మీ అభిప్రాయమును [illegible] గోరుచున్నాను.

౧. ఈ రాష్ట్రమున జమీ[illegible]రుల, రైతులకును పాలించు ప్రస్తుత చట్టము [illegible] ల్యాండు అక్టు (1908) కొన్ని చోట్ల రైతులకు [illegible] హక్కులు ఒసంగుచు మరికొన్ని చోట్ల అట్టి హక్కులు నిరాకరించుచున్నది. రైతులకు హక్కులేని భూములు రైతుల స్వాధీనములోనే యున్నను, వాటిని "పోరంబోకులు" "సేరీ భూములు" అని పిలచుచు జమీందారులే హక్కుదారులై యున్నారు.

౨. [illegible] చట్టమువలన [illegible] జమీందారులు, తరువాత (1908 తరువాత) [illegible] రైతులకు [illegible] యు నిర్ణయించుచు [illegible].

3. గ్రామ సేవకా భూములను, చెరువులను అభివృద్ధి చేయుటకై గ్రామ [illegible] వృద్ధి చేయుటకు, ఏదో ఒక [illegible] జమీందారు స్వాధీనము [illegible] అనుభవించుటకు [illegible] మ [illegible] నున్నది.

౪. [illegible] లోని [illegible] మున నుండిన [illegible] కొన్ని చోట్ల [illegible] గ్రామము [illegible] యుండినను [illegible] న్యాయమైన [illegible] ఎన్నబడు చున్నది. కానీ [illegible] భూములను [illegible] గ్రామములలో [illegible] 10 [illegible].

౫. "న్యాయమైన" [illegible]
[illegible]

మిడతనైన కాపాగాను ౧౮౮౦ వంతుకు పెంచుటకు జమీందారునకు అధికారముకు ఉండుట మెసంగుచున్నది. శాస్త్రీయముగా చేసిన శెట్టెలు పుత్తూర్ శాసలమిను ఇది అతి మూఢము.

౬. వర్ష్యతి వైపరీత్యములచేతనో లేక, భూస్వామి ఉపేక్షచే జలాధారములు చెడిపోయి పంటలు చెడిన సంవత్సరము శిస్తు రెమిషనుల యుక్తముల యొక్క నిబంధన ఏదియు లేదు.

౭. సాధారణముగా జమీనులందలి అన్ని జలాధారములు చెడిపోయి లేక చెడియున్నవి.

౮. ఇట్టి పరిస్థితులలోనున్న చెరువుల ఆయకట్టు అధికముగ వృద్ధిచేయబడినవి.

౯. ఒక భూస్వామి మాగాణి శిస్తుకు విశేషముగా రిమిషన్ చేయుకొనెదరు, జలాధారములకు చేర్లను పునరుద్ధరించి వాటిని సుస్థితికి గొనివచ్చుటకో ప్రస్తుత చట్టప్రకారము కల్పించు రైతులకు దేశాదిగిన సహాయము అతి స్వల్పముగా నున్నది.

ఆసహాయము యేమనగా స్వంతభూస్వామి మీద రయితు రికేసు చేసిగాని ప్రతిసంవత్సరం ఆ మొత్తమును కొద్దికొద్దిగా రాబట్టుకొనుటకు రయితుకు అనుజ్ఞ నిచ్చుటయే। రయితు రాబట్టుకొను స్వల్పమొత్తము, పెట్టుబడిరము మాగాణి శిస్తుముల మధ్యగల భేదపు మొత్తముచే పాలుపొలాలకు దిగబట్టుకొని రికేసులకైన పెద్దమొత్తములో జమకట్టుకొని పూర్తి మొత్తమును ఆరేళ్ల దీర్ఘకాలములో చేయయుండవలయును. వాస్తవార్థములో దీనకిది రయితులు కొన్ని వేల మొత్తమును రికేర్లనగా చెల్లించవలెను.

౧౦. «నమ్మకీపేర్పు» అను పేర రయితు స్థిరాస్తుల చట్టముల విషయములో చాలాకాలమునైన విషయములు జరుపబడుచున్నవి.

ఈ జమీందారీలలో చాలపెద్దపెద్ద అడవులు విశాలమునైన బీళ్లనున్నను రయితు పసరము కాలుపెట్టి ఒక గడ్డిపరకనైనను కోయకరాదు. రయితు పుల్లలైనను ముట్టరాదు. యీ దారుణము వెంకటగిరి జమీనునందు అతి వ్యాప్తము. ఒక రయితు తనపంటను పాడుచేయుచుండిన ఒక అడవి పందిని చంపినందులకు వెంకటగిరి రాజా ఆ రయితును చాలాకష్టపెట్టినారు. ఈ సంగతి రాజాగారికి తెలియపరచి చేయుగాదని పంపుసంతకరము పైవాళిన దుగుయుండ చూచుచు చేయియుండవలయునని రాజాగారి అభిప్రాయము కాలేదు।

ఈ జమీందారులు తమ రయితుల అభాగ్యస్థితిని తెలిసికొనుటకు ప్రయత్నించక, సాధారణముగా స్వార్థపరులై నీచజన్ములగు తమ ఉద్యోగుల మాటలవిని నిరంకుశులై పాలించుచున్నారు. ఇవాళ కొందరు దీనికిభిన్నముగా ప్రవర్తించుచున్నను, యిట్టివి అనేక జరుగుచున్నవి. ... పరగణాలలో జరుగు

వాటికంటె చాలభయంకరముగా నున్నది. ఈదినములలో మహోన్నతమైన కారణము జమీందారీ విధానముతో చేరివియుండుటచే రయితు స్థితిని యీర్ష్య చేయుచున్నది. విశేషకాలము నిరీక్షణములలో ధనమును చెల్లించు యీజమీందారులు రయితు స్థితి బాగుచేయుటకుగాక దౌర్జన్యముగ వారినుండి ధనమును బలవంతముగ వసూలుచేయుచుండుట వలన జమీనులందలి దీనులగు ఆకలి గొందర మూడు కష్టసాయమును వహించుచున్నది. రయితు వారి భూములను వ్యవసాయము కొంతవరకు చేయు; అందులో వెలితి ఆర్థిక పరిస్థితి వలన రయితులకు చాలా దెబ్బతగిలి, అప్పలపాలై భూస్థితిని కోలుపోవుచున్నారు.

ఈపరిస్థితులలో యీకష్టములను నివారించుకొనుటకు ప్రయత్నించుచుండె మద్రాసు ప్రభుత్వము వారు చాల నిరాశను కలిగించు పద్ధతిని, అభివృద్ధి నిరోధకరమగు నట్టిదిగ సవరణచట్టమును శాసనసభలోనికి గొనివచ్చియున్నారు. యీసవరణచట్టము రయితు దురవస్థను తొలగించుటకు బదులు జమీందారుని నిరంకుశశక్తిని యినుమడింప చేయుచున్నది. విషయమునంతయు సమాలోచించి ఆంధ్రజమీందారీ రయితు సంఘమువారు ప్రభుత్వమువారు తలపెట్టిన యీ అనవసర సవరణ బిల్లును ఉపసంహరించుకొమ్మని అంకోళనపడ్డ, యితర జమీందారీ రయితులకు మార్గదర్శకులైరి. మరియు ఆంధ్రజమీందారీ రయితు ఉపసంఘమువారి నివేదిక ననుసరించి యీకష్టముల నివారించుటకుగా వినయపూర్వమైన లాభకారియైన బిల్లును ప్రవేశపెట్టుటకు ప్రభుత్వము వారిని కోరిరి.

ఈ కారణముల కొరకు వెంకటగిరివారి ఆంధ్ర జమీందారీ రయితు మహాసభను, నెల్లూరుజిల్లా జమీందారీ రయితు మహాసభను యీ నెల ౮, ౯ తేదులలో అచ్చట సమావేశపరచిరి. యిప్పటికి తమకు విషయము తెలియవచ్చియుండును.

మరొక్క సంగతి కల్యాణరావుగారు, నెల్లూరు నాయకులుగారు (పూర్వపు అసెంబ్లీ సభ్యులు) మేజిస్ట్రేటు దగ్గరకు వెళ్లివచ్చినతర్వాత మరల నేమన, విశ్వనాథదాసుగారును (పూర్వపు శాసనసభ్యులు) నెల్లూరు నాయకులుగారు, సత్యనారాయణగారు మేజిస్ట్రేటు దగ్గరకు వెళ్లి సమస్తవిషయములు విపులముగా తెలిపిరి సభలు వ్యక్తులకు సంబంధించినవి కావనియు, వెంకటగిరి జమీందారునకుగాని, వారి సిబ్బందికిగాని మనసు నొప్పింప నుద్దేశ్యముగాదని వివరించితిమి. రేపైననేమి మాజిస్ట్రేటు 144 సెక్షను ప్రయోగించినాడు. మేమును మాసభలను బాగుగా నిర్వహించితిమి.

4000 మందికి సమావేశమైన ఒకబహిరంగ సభయందు రయితు దుస్థితిని గూర్చియు నివారణోపాయములగూర్చియు మేము ప్రసంగించినప్పుడు రాష్ట్ర అశాంతియు కలిగెను, దీనివలన ప్రజాశాంతికి భంగము కలుగునని కాదు. మరియు యితర కారణములలో 144 వ సెక్షను మాత్రమే పెట్టుట విస్పష్టముగ తెలియుచున్నది. హిందూదేశమునందు మూడింట రెండు భాగములుగల జమీందారీరయితులు, రయితువారీ రయితుల స్వాతంత్ర్యము ఆర్థిక సౌభాగ్యముల గూర్చిన స్వరాజ్యము కృతార్థమౌనని బాధపడుచున్నారు. యీజమీందారీ ప్రదేశములలో ఒకవిధమైన దాస్యము ప్రబలియుండుటచే సామ్రాజ్యతత్వము అనుగ్రహించు నిర్బంధము యీకాలమునందు మనుష్యజాతియందు వ్యాపించియున్న దుష్టదేవతలకు యిది నిదర్శనమైనది. యీగ్రామములందు శాసనాచారము అతిగాఢముగ వ్యాపించి ప్రతిధ్వనించుచు రయితుల కష్టములు చెప్పనలవికాని. సభ జరుపబడి తమకు యిందు పొందుపరచిన తీర్మానములవలన మూలంతయును ఒక విచారణ సాగింపవలెనని మీరు తెలియగలరు, ఇది మావిద్యమునకు తోడ్పడగలదని మేము ఆశించుచున్నాము. యీప్రాంతము అంతా అనాదికాలమునుండి అభాగ్యులగు పేద జమీందారీ రైతులకు మీఆదరణ విశాలహృదయమును ఒకసారి చూపుదురని ఆశించుచున్నాము.

జవహార్లాల్ నెహ్రూ గారి లేఖ.

—:౦:—

పన్నుల నిరాకరణ మేమాచరమ ఆయుగము.

వెంకటేశ్వర శర్మగారికి పండిత జవహర్లాల్ గారిట్లు తమతో ప్రత్యుత్తర మొసంగిరి.

అఖిలభారత కాంగ్రెసు సంఘము
స్వరాజ్యభవనము,
అలహాబాదు
అక్టోబరు ౯

ప్రియమిత్రుడా,

మీసభా తీర్మానములతో పంపిన మీ లేఖకు వందనములు. యీసభను గూర్చి యింతకు ముందేవిని యున్నాను సభలు జరుగరాదని ఆజ్ఞకు భిన్నముగ మీరు సభలుజరిపించుట నాకుచాలా సంతోషము. నాసర్వవిధములైన సానుభూతి మీపట్లగలదు. రైతు బలముమీదనే మీబలము ఆధారపడియున్నదని మీరు తెలిసుకొనవలయును, మీరత్యంతము ప్రయత్నించి రయితు సంఘముల స్థాపించి వాటినికాంగ్రెసుతో కలుపవలెను, మాసంయుక్త పరగణాలలో మేమిట్లే గావించితిమి. కిసానుసభలు మాసంస్థకంటె ఎక్కువరక్తి కలిగినవిగా నున్నారు.

అవీ యివీ.

ఇంగ్లండులో నిరుద్యోగుల సంఖ్య పెరిగినను, బ్రిటీషు పరిశ్రమలలో గత సంవత్సరంకంటె యిప్పుడు 787000 ఎక్కువ మందికి పని కల్పింపబడినది.

ఇంగ్లండు సాలుకు 19,000,000 పౌనుల విలువగల కోడిగ్రుడ్లను 20 దేశముల నుండి దిగుమతి చేసికొనుచున్నది, ఇదిగాక సాలుకు 7,000,000 పౌనుల గ్రుడ్ల ఉత్పత్తి చేసికొనుచున్నది.

గత సంవత్సరము స్పెయిను, ఫ్రాంసు, ఛానలులోని దీవులు 10,000,000 పౌనుల వుల్లిపాయలు, ఉర్లగడ్డలు మొదలగువాటిని ఇంగ్లండుకు పంపినవి.

ఇంగ్లండులో ప్రతివ్యక్తియు ఏటికి 83 పౌనుల ఎత్తుగల పండ్లు తినుచున్నారు. సాలుకు ఇంగ్లండు 81,000,000 పౌనుల విలువగల పండ్లు దిగుమతి చేసికొనును.

◆ ◆ ◆

దోమలు పచ్చజ్వరమను దారుణ వ్యాధి క్రిములు వ్యాపింపజేయును, అందుచే ఉత్తర దక్షిణ అమెరికాల కలుపు పనామాభూసంధి మధ్య ఒక కాలువ త్రవ్వుచుండ దోమపచ్చజ్వరమును వ్యాపింపజేసి 20000 మందిని చంపి 50,000,000 పౌనుల నష్టమును కలిగించినది. దోమల నశియించుటకు అమెరికనులు 4000000 పౌనులు వెచ్చించిరి.

◆ ◆ ◆

ఇంగ్లండులో యింటి ఈగ వ్యాపింపజేసే వ్యాధులవలన సాలుకు ఆ దేశమునకు 50000000 పౌనుల నష్టము గలుగుచున్నది.

◆ ◆ ◆

గత 5 ఏండ్లలో ఫిలింలు తయారు చేయు అమెరికావారి హాలీవుడ్ నందు అపాయములవలన 55 గురు చనిపోయిరి, 10794 మందికి గాయములు తగిలినవి.

◆ ◆ ◆

వెంకటగిరి సభలు.

కాళేశ్వరరావుగారి ఉపన్యాసము.

జమీందారు పార్టీవారు సభా భంగ చేయుట.

—:o:—

9-10-1931 వ తేది యీపట్టమునకు ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘ కార్యదర్శిగారగు అయ్యదేవర కాళేశ్వరరావుగారు విచ్చేసిరి ఆదినం సాయంకాలము 6 గంటలకు గాంధీ మైదానమునందొక బహిరంగసభ యేర్పాటు గావింపబడెను. ఎప్పుడు రాత్రి 9 గంటలకుగాని రానటువంటి జనులందరును కాళేశ్వరరావుగారి పేరువినుట తోడనే అత్యాతురతతో వేలకొలది జనులు నాటిసాయంకాలము 5 గంటలకే సభనలంకరించిరి సాయంకాలము 6 గంటలకు సభ ప్రారంభింపబడెను మొదట కనకవల్లి కాయారమ్మగారిచేత దైవప్రార్థన గావింపబడెను అటుతరువాత బెజవాడ వాస్తవ్యురాలగు పాదర్తి సుందరమ్మగారు, ఆర్థిక దుస్థితిని గూర్చి కొలదిసేపు ఉపన్యసించిరి ఇకమీదట స్వదేశపు నూలు తెప్పించి తమ మగ్గముల మీద నేయవలసినదిగా యీ పట్టణ సాలీలను ప్రార్థించుచు తమ యుపన్యాసమును ముగించిరి అటుతరువాత కాంగ్రెసును గూర్చియు, రయితులను గూర్చియు ఉపన్యసింప వలసినదిగా యీ పట్టణ కాంగ్రెసు వారు కోరుటచేత కాళేశ్వరావు పంతులుగారు మృదుమధుర శైలిలో గాంధి యిర్విన్ ఒడంబడికను గూర్చియు, కరాచి కాంగ్రెసుయొక్క తీర్మానములను గూర్చియు ఒకగంటకాలము యుపన్యసించి, రయితులయొక్క హక్కులను గూర్చియు రయితులకును కాంగ్రెసునకుగల సంబంధములను గూర్చియు నుపన్యసించుటకు మొదలిడగనె ప్రేక్షకులలో కొంత కలకలము జనించెను ప్రేక్షకులలో ననగా యీ యుపన్యాసమును కుతూహలముతో వినవచ్చిన ప్రజలలో చేయబడిన కలకలము గావని తెలుపవలయును ఈ కలకల మంతయు సీసభను యెట్టులైనను భంగపరుప తలచివచ్చిన కొందరి స్వార్థపరులగు జమీందారుగారి నవుకర్లలో చేరియున్నదని తెలియగనే దీనినంతయు లెక్కచేయక ఉపన్యాసకుడు తన యుపన్యాసమును చెప్పుటకు ప్రారంభించెను అప్పుడు జమీందారుగారి నవుకర్లగు జూపల్లి రాజగోపాలరావు జలుమూరిసుబ్బరామయ్య మొదలగు వారందరు పెద్దగా యరచుచు ప్రేక్షకుల నందరిని త్రోసుకొనుచు వచ్చి యుపన్యాసకుని సమీపించి కరుడుగ్యాసలాడిరి ఫారెస్టు రేంజరు శ్రీ జూపల్లి రాజగోపాలరావు తనబ్యాటరీలైటును ఉపన్యాసమిచ్చుచుండిన కాళేశ్వరరావుపంతులుగారి ముఖమున వేయుచు తనఅసంతోషమును బయటబెట్టుకొనెను ఉపన్యాసము చెప్పుటకిట్టియెడ నసాధ్యము కానందున కాళేశ్వరరావుపంతులుగారు అల్లదిగి కూర్చుండిరి వెంకటగిరిజమీందారుగారి ద్రిమెజెంటగు జూపల్లి వెంకటరామారావుగారును యీయూరి సబ్ యినస్పెక్టరుగారగు కుప్పుస్వామిపిళ్లెగారును, యీయల్లరిజరుగు ప్రదేశమునకు కొంత దూరముననే నిలువబడియుండిరి. ఈ యల్లరి ప్రారంభింపబడిన కొలది సేపటికి సబ్ యినస్పెక్టరు గారగు కుప్పుస్వామిపిళ్లెగారు కాళేశ్వరావు పంతులుగారి దగ్గరకువచ్చి సభను యింతటితో నాపవలసినదిగా కోరెను. అయల్లరి సంతయు చేయువారిని దండించలేక బహుశాంతముగా జరుగుకాంగ్రెసు సభను నిలిపి వేయవలసినదిగా కోరినటువంటి యీ సబ్ యినస్పెక్టరుగారి సామర్థ్యము చదువరులకే తెలుసు. అక్కడనె సబ్ యినస్పెక్టరు యినను యున్నాడని తెలిసియు జమీందారుగారి నవుకరులందరు, యింకను యెక్కువ గల్లంతు చేయుటకు ప్రారంభింపగా కాంగ్రెసువారు సభను నిలిపివేసిరి. కాంగ్రెసువారు బహుశాంతిగ యేమియు జరుగకుండగనే జనులందరిని పంపివేసిరి.

ఈయల్లరి జరిగిపోయిన మరుసటిదినం సాయంకాలము 6 గంటలకు కాంగ్రెసువారి స్వంత మైదానములో మరల ని.

(ఈ పేజీ కొరకు 10-వ పేజీ చూడుము)

ముచ్చేలీగ్రామస్థుల కష్టాలు.

పానుగల్లువారి డిక్రీల వేంకటగిరివారు ట్రాన్స్ఫరు చేసికొనుట.

ముచ్చేలి గ్రామము 500 ఏండ్లనుండు చేసినారట పానుగంటి వారివద్దనుండి వెంకటగిరివారు ఈమధ్య కొన్నారు. (ఇది చిత్తూరు జిల్లాలో నున్నది.) ఈగ్రామస్థులకు రైతులకు తెలియని అశలు చెప్పి భయపెట్టి కట్టు హెచ్చించినారు. మాగాణి రేటు యకరా 1-8 రు 5—8—0 లు వుండే కల్లా రు 9—8—0 లకు మార్చినారు. ఇట్లెన్ని తరములు హెచ్చించినారు. రయితులు ఒప్పుకొనుచున్న పనులు మీద రేక యిచ్చిన పట్టా ప్రక్కనబెట్టి ఆ కారణముగానే మాకా అని ... చేసినవాద్యాలు ఒకటి చెల్లలేదు. ... పానుగంటివారు రయితుల మీద పొందియున్న డిక్రీలు ... కట్టు కాదు ఇమ్మియుండినారు. వెంకటగిరివారు వాటిమీద ట్రాన్స్ఫరు పొందియుండి నేడు అడ్డం ఇట్టి చేయుచున్నారు.

అక్టులో 10 సం॥ల కొకపర్యాయము ఆహార పదార్థముల ధరలు హెచ్చుచుండుట 1॥ ౧—౨—0 లకు మించకుండా శిస్తు కోర్టుద్వారా హెచ్చించు కొనుటకు భూస్వామికిచ్చు కాని ఒకేపర్యాయము వాటిన్ని హెచ్చింపట్లువారు హెచ్చు చేయుచుం డగా యిక నిర్వ్యాజ్యమున్నది.

ఒకపట్టాకు 1884 ఫసలికి మూడుమార్లు ఒక రయితు శిస్తుకట్టినాడు. ఈ అన్యాయమును దివాను గారి దొరుకుట ... పెట్టిపెల్లి కష్టంబుకు క్రింద కోర్టులలో చెప్పుకొనగా వసూలు అయినశిస్తు మొగార్పి చేసేమి చేసినన్నారట? ఇదే కాదివాం జగారి న్యాయపాలన, ఈలాంటి ఇమాల్లో ఇం గ్లండు ఇద్దుల పూర్వేది?

"లోక సంచారి"

200 మంది మునిగి చచ్చుట.

జపానునందు వరదలచే మిదిమె అను నది పొంగి గట్టు తెగి ఒక పట్టణముపై బడినది. వరదవాహములో 200 మంది కొట్టుకొనిపోయి మరణించిరి.

జమీందారులు స్త్రీలను బాధించుట.

బలరాంపురమునందు శిస్తు వసూలులో నీచమైనజులుం.

పండిత జవహార్‌లాల్ గారి ఆవేదన పూర్ణవిమర్శనము.

అలహాబాదు ప్రాంతమునందు బలరాంపూరు అను జమీందారీనందు శిస్తు వసూలు విషయమున అమానుష నిర్బంధ విధానము ప్రయోగింపబడుచున్నది. స్త్రీలను బాధపెట్టుటయేగాక అవమాన

నెల్లూరు శాసన సభా సభ్యులారా!

జమీందారీ రయితుల చేత వేలకొలది ఓట్లు తీసుకొన్నారే, ఈ కార్యాధ్యక్షులకు మీరు చేసినలాభ మేమిటి?

ఎస్టేట్సు ల్యాండు ఆక్టు సవరణ బిల్లులో మీరు మాకు సాయం చేస్తారా?

తమ జవాబేమిటి?

పరచి జమీందారుల ఉద్యోగులు కట్టలేని శిస్తులను గుంజుచున్నారు. స్త్రీల అవమానమును గూర్చి విని జవహార్‌లాల్ పండితుడు అచటికిపెల్లి విచారణ సలిపి సకోపముగ్గ యిట్లు ప్రకటించుచున్నారు:—

మనదేశమున స్త్రీలకు యిట్టిఅవమానములు జరుగుచున్నదిగదా స్త్రీల మానము కేవలం బహులవాటై పోయినది. జమీందారీ ఉద్యోగుల అమానుష చర్యల ప్రభుత్వమువారు పైపూతలతో మరుగు పరుపబడుట కొనుట చింతాకర విషయము,

ఒకగ్రామమునకు జవహర్‌లాల్ గారి మోటారు రాకుండా చేయుటకుగా రాకుండాచేయుటకుగా ఆజమీందారీ కాపలాదారులు మార్గములు కాలాకంద కముల త్రవ్వి గాంచిరి.

జమీందారుల అసహాజమైన సంస్థ

కాంగ్రెసు రైతు పక్షము వహించుట తప్పుని పరి!

ఒక కాంగ్రెసు వాదుని విమర్శనము.

జమీందారీ రయితు సభలలో గోలీకు నాడు అవసరమ లోక్యము కలిగించుకొనినందున నిరసించుచు ఒక కాంగ్రెసు బహిరంగసభ నెల్లూరు టౌనుహాలు నందు ఒక తీర్మానము గావించినది. కాంగ్రెసుకు రయితు సంబంధములు అను అది కేవలం విమర్శనము బయలు తేరగా మానికేశ్వరి నెల్లూరు మండల కాంగ్రెసు నాయకులు పాటిసమాధము.

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారిని

ఈ ముఖ్యవిషయమును గూర్చి ప్రశ్నించ ఇట్లు నుడివిరి. బీదలరక్షణకు యీనాడు కాంగ్రెసు భారతీయులలో నూటికి 75 వంతు గల రయితులకు విస నాదరాదను చున్నారు:—

జమీందారులు పాదరసంనుయునందు అసహాజమైన సంస్థయని తలచెదను. ఒకరిగొంతు మరియొకరు కోయుచుండు పురాతన కాలమున నీసంస్థకు అవసరముండెనన్నను అనకాళముచేనది గాని నాగరక ప్రపంచమందు ఈసంస్థ ప్రభావమును పోగొట్టుకొనిన ఆచార్య జగద్గురువుల బీదములవలె ఆకారము మాత్రమే కాలము గడుపుకు ప్రయత్నించుచున్నది. తనకింత భూమి యున్నదనిమైన తెలియని వారి క్రింద లక్షలకొలది సారవంతమైన భూమి బీడుబడిన ప్పుడైన పోవుట "చెవిటికి మధురగీతము దర్పనమును గోలు" నని చెప్పిన లోకోక్తి పద్యము బలపరచుచున్నది.

రాముడు రాజకీయ స్వాతంత్ర్యమందు ఈ సంస్థలను సాగించుటకుగల అవసరమును నిష్పక్షపాతముగ విచారించెదరని తలంచెదను.

కాంగ్రెసు బీదల రక్షింపనిది ప్రజాసంస్థ కానేరదు.

బీదలేని ప్రజల పక్షము వహించిన కాంగ్రెసు సంస్థ బీదలే లేని జమీందారు రయితుల కాపాడు నిమిత్తమందు చింతలేదు కాంగ్రెసు బోధలను బీదలకు ఆదర్శములకు కాలమానభేదము ...

(యింకా కొరత ఇంక పేజీలో చూడుడు)

వార్తావాహిని

సుభాషచంద్రబోసుగారి అరెస్టువిడుదలలు

సుభాషబోసు 24 పరగణాలలో ఒక కార్మిక సభకు పోవునుండ పోలీసులు అడ్డటకు పోరాదని 144 ప్రయోగింప బోసుగారు ఉల్లంఘించిరి. మొదట అరెస్టుచేసి నవాబరా ఠానాలో ఉంచి మరల వదలవేసిరి. ప్రభుత్వము అరెస్టు జరుగ లేదని ప్రకటించుచున్నది. ఇప్పుడు బోసుగారు రాజకీయ నిర్బంధితుల కాల్పి గలభా జరిగిన హిజ్లీకి పోవుచున్నారు, వీరిపై ఆంక్షయిప్పుడు తొలగింపబడినది.

స్త్రీలకు కఠినశిక్ష.

లాహోరు నవయాన భారత సంఘద్యక్షురాలు శకుంతలదేవిగారు సిమ్లా కాంగ్రెసు సేనకురాలు లక్ష్మీదేవిగారలు రాజద్రోహకర ఉపన్యాసము లిచ్చినందులకు ప్రభుత్వమడిగిన జామీను నిరాకరించుటచే చెరియొక సంవత్సరం కఠినశిక్ష విధించబడినది. మరల వీరు జమీను నిచ్చుటచే విడుదల చేయబడినది. కేసు అపీలు చేయుచున్నారు.

కాశ్మీర అల్లరులకు కారణము.

కాశ్మీరమునందు ప్రజలందరు మహమ్మదీయులు రాజుమాత్రం హిందువు యీమధ్య మహమ్మదీయులు అల్లరులు లేవదీయగా అణచివేయబడినది, నియమింపబడిన విచారణ సంఘము అనమర్థత చేతను తెలివి తక్కువ చేతను ఉద్యోగముల పోగొట్టుకొని వృద్ధి అభివృద్ధికి రాజాలని కొందరు మహమ్మదీయులు యీ అల్లరులకు మూలమనియు నుసీకులందు రాజద్రోహము నేర్పబడుచున్నదనియు నివేదించిరి. మహారాజాగారు దయతో ఖైదులనందరిని విడిచిపెట్టిరి నురియు ఒకానొక అఫగనురాజ కుమారుని కాశ్మీర సింహాసనమున వుంచవలయునని వుద్దేశ్యముతో యీ అల్లరుల మహమ్మదీయులు లేవదీయుచున్నారని ఒక లండను పత్రికా విలేఖరి వ్రాయుచున్నారు.

బ్రిటిషు పార్లమెంటు యెన్నికలు.

బ్రిటిషు పార్లమెంటు యెన్నికల ప్రచారము చాలాతీవ్రముగా జరుగుచున్నది. 615 స్థానములకుగా షుమారు 1200 మంది పోటీచేయుచున్నారు. 8 పక్షము లేర్పడినవి కన్సర్వేటివులు సైమను క్రింద చీలిపోయిన లిబరలులు ప్రస్తుత జాతీయ ప్రభుత్వము తరపున నిలుచుచున్నారు. హెండర్సన్ గారి ఆధిపత్యము క్రింద లేబరు పక్షమువారు పోటీ చేయుచున్నారు. సుంకములకు సమ్మతించని లేబరు పక్షమువారు లాయిడ్ జార్జి పక్షలిబరలు సహయోద్యత పని చేయుచున్నారు. సుంకములకు అనుకూలమైనసైమను పక్షమువారికి ధనసహాయము చేయుటకు లాయిడ్ జార్జి నిరాకరించిరి. దేశమునందు చాలామంది ప్రముఖులు సుంకముల కనుకూలమైన జాతీయ ప్రభుత్వమును అభిమానించుచున్నారు. లేబరు పక్షమువారు బ్యాంకీలు గనులు మొదలగువాటిని ప్రజాసంస్థలగ చేయవలెనని యెన్నికల ప్రకటనలో తెలుపుచున్నవి. ఇప్పుడు 500 మందికన్సర్వేటివులు 81 జాతీయ లిబరలులు అను సైమను అనుచరులు 28 జాతీయ లేబరులను మ్యాక్డనాల్డు పక్షమువారు 120 మంది లాయిడ్ జార్జి లిబరలు 20 మంది లేబరుపక్షములో చీలిపోయినమాస్లీ శాఖవారు 520 మంది లేబరు పక్షమువారు మరికొందరు సమాజవాదుల పోటీచేయుచున్నారు. మ్యాక్డనాల్డు తనపాత నియోజక వర్గము సిహాముననే పోటీచేయుచున్నారు. 20 వాయువిమానములు, ఒక కంపెని అరువుయిచ్చిన 100 మోటారుకారులు మెక్డనాల్డు పక్షమునకు పనిజేయును పోటీచాలా తీవ్రముగావుండనున్నది.

బర్మా రౌండుటేబిల్ సమావేశము.

బర్మారౌండుటేబిలు సభ్యుల పట్టి ప్రకటింపబడినది. పీయ్ప్రభువు అధ్యక్షులుగా నియమింపబడిరి. బర్మా ప్రతినిధుల విషయము తగినంతతృప్తి దేశమున కలుగలేదు ప్రతినిధులు తే15 దిరంగూనునుండి లండనుకుబయలుదేరిరి

10 వేలమంది రైల్వేపనివారిని నిలిపివేయుట

రైల్వేబోర్డువారు సమాదేశమై ప్రస్తుతపరిస్థితులలో 10000 మందిని పనినుండి నిలిపివేయుటకు తీర్మానించిరి. రైల్వే విచారణ సంఘమువారు బోర్డువారు ఢిల్లీలో 27 తేదీ సంప్రదించెదరు.

గాంధిమహాత్ముని దూషించుట.

లండనులో మైనారిటీ సంఘమునందు ఆంభేత్కార్ అను నిమ్నజాతి ప్రతినిధి గాంధిజి చాలామలకనగా మాట్లాడినాడు ద్వానిఫలితమున భారతదేశమునందు అసంఖ్యాకములైన నిమ్నజాతి సంఘములు అంభేత్కార్‌ను నిరసించుచు మహాత్మునియందు సంపూర్ణవిశ్వాసము గలగని సందేశముల బంపిరి.

మహాత్ముని ప్రపంచ ఆహ్వానములు.

ఇటలీ, జర్మనీ, ఫ్రాంసు మొదల గుయూరపు దేశములన్నియు అనుదినము మహాత్ముని తమ దేశమునకు రమ్మని ఆహ్వానముల గురిపించుచున్నవి. అందు ముఖ్యముగ అమెరికా నీశ్రోల ఆహ్వానములు ప్రవాహము గట్టుచున్నవి. అమెరికావారు బిషప్పులు మొదలగువారు పదే పదే పిలుచుచున్నారు. ఇందు గాంధీశిష్యుడు హోమ్స్ ముఖ్యుడు. 4, 6 ఎండ్లవయస్సుగల భారతీయ బాలికలు మహాత్ముని పిలుచుటకు అమెరికానుండి లండనుకు బయలుదేర నున్నారు. వీరి తండ్రికి ప్రభుత్వము పాస్‌పోర్టు నొసంగలేదు, మహాత్ముడు ఇంగ్లండు పందలి పెద్దపెద్ద పట్టణములు [illegible] లేక విశ్రాంతిని గైకొనుచున్నారు మైనారిటీ సంఘమునందు మహాత్ముడు చేయదలచుకొనిన రాజీప్రయత్నము ఫలించుట చేతను బ్రిటిషు ఎన్నికల అలజడివల్లను మైనారిటీసంఘసభ ఆపబడినది ఫెడరల్ కమిటీ (యీ పత్రిక [illegible] పేజీలో చూడుము)

జమీందారీ రైతు
1931 అక్టోబరు నెల తే 17 ది.
శనివారము.

రౌండుటేబిల్ సభ సంస్థాన ప్రజలు.

నేడు లండను మహా నగరమున జరుగుచున్న రౌండు టేబిల్ సభలో భావి భారత ఉజ్వల చరిత్రా రచన ప్రారంభింపబడుచున్నది. అనుకూలము కలుగనిచో ప్రపంచాభీష్టామయ కల్లోలమునకు బీజము కాగలదు. కావుననే యీ సభ ప్రధానతమమైనది ప్రస్ఫుట భిన్నత్వముతో, ఆసేతు శీతనగ మధ్యస్థపు నీత భారత మహావనిలో ఏకత్వమును చెడిచి, సఖ్యతను నిర్మూలించి కక్షములుగ విభజించిన స్వదేశ సంస్థానము లిప్పుడు భారత రాజ్యమున నీళ్లలో పాలువలె కలియు సంసిద్ధములై క్లిష్ట సమస్యా పరిష్కారమునకు తమ అమూల్య హితములతో సహాయపడ జూచుట శుభావహము. ఒక అంగము వైకల్యము నొందిన దేహము పొందిక నొందజాలదు, సఖ్యమునకు సమతలేనిచో ఇరుప్రక్కల సమాన బరువు లేని కావడివలె కష్టములకు పాదియగును. కావున ఫెడరేషనులో సభ్యులగు వివిధరాష్ట్రీయులు, వివిధసంస్థానములు ఆర్థిక రాజకీయసాంఘిక వ్యవసాయక పౌరాది విషయములందు ఒక అచ్చున బోసినట్లు రూప సౌష్టవములందు సమానముగ నుండవలయుననుట నిర్వివాదాంశము.

ఆధునిక నాగరక ప్రపంచమున ఇతర రాజ్యములందుగల సమస్త సౌకర్యములు, సర్వ విధములగు హక్కుల బ్రిటీషు పాలనముక్రింద నున్న ప్రతి భారతీయుడును అనుభవించుచున్నాడు. కాని సంస్థానములలో నన్ననో జీవన హాయప్రదమైన పౌర హక్కులు, మానవ సమాజ స్వాతంత్ర హక్కుల పాలనవమే సంస్థాన ప్రజ ఎరుగదు. తాము కష్టించి చీమవలె చేర్చుకొన్న ధనము తమ ప్రభువెట్లు ఖర్చుపెట్టుచున్నాడో తెలిసికొనుటకే యితడు నోచుకొనలేదు. ఈదుర్భర దాస్య పంక నిమగ్నులగు యీప్రజలు ఉద్ధరింపబడి తోడి భారతీయుల ప్రమోల సగర్వముగ, సంతోషముగ, సస్వతంత్రముగ, తలలెత్తజాలనిచో భారత స్వాతంత్ర్య లక్ష్మి సంపూర్ణ కళలతో వెలుంగజాలదు. నవభాస్వర స్వాతంత్ర్య రోచులు చీకటి ముసుగును పైన కప్పుకొనినవగును, అందుచే నిర్మాణమునందున్న భావి రాజ్యాంగ విధానమున సంస్థాన ప్రజల హక్కులు ప్రస్ఫుటముగ నిర్ణయింపబడి బ్రిటీషు యేలుబడి ప్రజలతో సమానముగ చేయబడవలెను. సంస్థానములవారు యీ ఆశయముల స్వల్పముగనైనను విరోధించిన అఖిల భారత సమస్యా పరిష్కారమున ముడిని బెట్టినవారగుదురు. ప్రజల పక్షము వహించియున్న దివాను బహాదూర్ మోచర్ల రామచంద్రరావు పంతులుగారికి ఇతర ప్రతినిధులు సర్వవిధముల సహాయపడ ప్రార్థించుచున్నాము. పూజ్య పాదులు గాంధీజీ సంస్థాన ప్రజల ఆశయముల పట్ల నిండు సానుభూతిని జూపి, వారి హక్కులకును స్వరాజ్యమునకు వలె పాటుబడెదనని సత్య సూక్తుల ప్రచురపరచి వారివున్నతోన్నతహృదయమును, వారి దీనజన రక్షణా లౌల్యముల ఆర్తి నొందిన మానవ జనులకు వెల్లడించిరి.

సంస్థాన ప్రజల సంగతే యిటులుండ ఇక జమీందారీ రయితుల సంగతి చెప్పవలయునా? సంస్థానముల అంతస్తును బొందు ప్రయత్నములతో కొందరు భూస్వాములు దేశముల చూడవచ్చుననుమిషతో లండనుకు బోయియున్నారు. భూస్వాములను సామాన్యులగు పెద్ద రయితులుగనే భావించవలయునని రాజకీయవేత్తల అభిప్రాయము. పన్నుల విచారణ సంఘమువారు జమీందారులపై ఆదాయపు పన్ను విధించమన్నారు. అట్లే బెంగాలునందు ఒక భూస్వామికి విధించ ప్రీవీ కౌన్సిల్ నందుగూడ విధించవచ్చునని తీర్పు చెప్పిరి. సైమను పత్రికము వీరిపై మరల సుంకము వేయుమని వీరికి ప్రత్యేక నియోజక వర్గములుండరాదని నొక్కి వ్రాసినది. ఇది అమూల్యమైన సూచన. మనరాజధానియందు ప్రతి జిల్లాయందును సాధారణ నియోజక వర్గములచే చాలమంది శాసన సభకు ఎన్నుకోబడిరి. ఇట్లు రెండు విధములా తమ సంఖ్యను పెంచుకొని రయితులకు హానికరముగ ఎస్టేట్సు ల్యాండు ఆక్టును సవరించుకొన యత్నించుచున్నారు. బలుకుబడి గలిగి, ధనముచే ఓట్లను కొనగలిగిన జమీందారులకు ప్రత్యేక నియోజక వర్గముండుట హాస్యాస్పదము. సంస్థాన ప్రజలవలె జమీందారీ రయితుల స్థితినిగూడ లెక్కలోనికి గొనిరావలయునని మహాత్ముని, ఇతర హైందవ ప్రతినిధుల ముకుళిత హస్తములతో ప్రార్థించుచున్నాము. ఈశాఖ కుసుమశోభితముగానిదే భారత రాజ్యాంగ వనస్పతి అందగింపదు. బ్రిటీషు ఇండియా ప్రజలవలె వీరు సర్వ హక్కులు కలిగియుండవలయునను అంశము నెవరుగాని శంకింప జాలరు.

వెంకటగిరి సభలలో గలభా

ఈమధ్య వెంకటగిరిలోను, ఆ ప్రాంతములందును జరిగిన జమీందారీ రయితు సభలలోను, కాంగ్రెసు సభలలోను విద్యార్థులు, బాధ్యతగల పెద్ద వ్యక్తుల ఆధిపత్యమున కొందరు గలభా చేయుట చాల శోచనీయాంశము. ఇట్టి క్షుద్రతమ గలభాలచే రయితు ఉద్యమము వదలిపోవునా? ఈగలభాలు రయితులపట్ల ప్రజా సానుభూతిని వృద్ధి చేయుటకు సహాయభూతమగును. గలభా చేసినవారు ప్రతి చోట వెంకటగిరి సంస్థాన తాబేదారులే అగుట సంస్థానమునకు తలవంపు చేయ

పీలుపడని కళింగ మాపాదిరమగుచున్నది నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్ష పీఠముపై తాత్కాలికముగ ఎక్కియున్న పెద్ద వ్యక్తి ప్రక్కనుండియుండ వారికిందు బోధ్యము లేకపోవచ్చును. తనతోటి సంస్థాన జీతగాండ్రు అల్లరి చేయుట అన పీరు తనపదవి గురుత్వమును గుర్తెరింగినట్లు లేదు. ఉపన్యసించుచుండిన కాళేశ్వరరావుగారిని దూషించినంతనే వారి లేమి లోటుకే అల్లరిమూక ప్రక్కన నిలుచుండి పూరక చూచుచు సభను అవమానించ వెంకటగిరి పోలీసు ఉద్యోగులు తమ ధర్మము విడనాడిరనుటకు మేము చాల చింతించుచున్నాము. ఈపొరపాటును చేసినదానికి పడిన స్థానికోద్యోగులు క్షమించుకొందురుగాక. కాళేశ్వరరావుగారు గూడూరులో జిల్లాకలెక్టరుదొరవారిని దర్శించి సర్వము నివేదించిరి. కలెక్టరు వారు వగచి ఇక ఇట్టివి జరుగవని అభయమిచ్చినందులకు వారిని మేమత్యంతము ప్రశంసించుచున్నాము. అల్లరిమూక గూడ తమస్థితిని తామెరుంగుట మంచిది.

పోలవరం తాలూకా జమీందారి రైతుసభ

20-10-1931 సూళ్ళూరుపేట

జయగోకుల హాలులో జరుగును

ఆంధ్రనాయకులు పలువురు విచ్చేయుదురు

అధ్యక్షులు : గద్దె రంగయ్యనాయుడుగారు

సభాప్రారంభకులు : స్వామి వెంకటాచలం శెట్టిగారు, ఎం. ఎల్. సి.

ఉపన్యాసకులు : సుప్రసిద్ధ ఆంధ్రవక్తలు చెరుకువాడ వెంకటనరసింహంగారు

60 గ్రామములరయితులు సమావేశమగుదురు ఎల్లరు విచ్చేయ ప్రార్థితులు.

కాసు సుందరరామిరెడ్డి.
స్వాగత సంఘాధ్యక్షులు.

వికట నాట్యాచార్యుడు చార్లి--గాంధీజీల సంభాషణము.

"కావలసినదానికంటె ఎక్కువ ఉత్పత్తి చేయుట అరిష్టము"

మహాదేవ దేశాయిగారి లండను లేఖ.
గాంధిమహాత్ముని శిష్యులు దేశాయిగారు,
లండనునుండి యంగ్ ఇండియాలో
ఇట్లు వ్రాయుచున్నారు.

జీవితము చదరంగము కాదు.

లండను నగరముయొక్క ప్రాముఖ్యమును గ్రహించ దలచినయెడల ఒక్క దినమును గడపిం దలచియుండిన. మహాత్ముని సందర్శించ వలయునని జనసామాన్యము ఉవ్విళ్ళూరుచుండును. ఈ రీతిగా జన సామాన్యముయొక్క హృదయపూర్వకములతో జీవితమును గడుపుటవల్లనే నూతన విషయములను, నూతన సత్యములను స్వీకరించుటవల్లనే జీవితము సార్థకమగుచుండును. జీవితమంతయు చదరంగపు ఆటవలె భావించి ఒకరిపై నింకొకరు ఎత్తులపై ఎత్తులు వేయుచున్నట్టి వ్యవహారవేత్తలతో సమావేశ సంభాషణములవల్ల విశేషముగ ఆనందానుభవము కలుగ జాలదు. సామాన్యజనములతో మహాత్మునకు కలిగిన పరిచయ విశేషములను రెండింటిని ఉదాహరణపూర్వకముగా వివరించెదను. చేతి వృత్తులయందు ప్రతివారును మహాత్ముని సేవాసౌభాగ్యము ఉన్నాముగా చేయుచుండిరి. నేను సంతకముల పంపకముల మున్నది. సంతకము చేయించుకొన్న ప్రతివారును మహాత్మునితోడి సంభాషణ విషయములను వింత వృత్తాంతములను ఇతరులతో చెప్పుకొనుచుండెను.

పారవేసిన పుస్తకము జ్ఞానోదయమును గూర్చుట.

చెన్ ప్లాటన్ అనునతను మిస్ లీస్టరు కన్యతో కలిసి హాస్టలింగు వచ్చెను. వారు ఉపహారము చేయుచుండిరి. గాంధి మహాత్ముని పలుకరించు అవకాశము కల్పించిరి. ఒక బాలకుడు ఒక పుస్తకమును తీసికొని వచ్చి నాయొక్క గాంధి మహాత్ముని దర్శనము కావలెనని కోరెను. ఆపుస్తకమును చూచి అతనిట్లు చెప్పెను ఈపుస్తకమును ఒకప్పుడు నేను కొంటిని, నేను డెబ్బది హైస్కూలు పత్రికా కార్యాలయములో పనిచేయుదినములలో ఈ పుస్తకము విమర్శార్థము కార్యాలయమునకు పంపబడెను, పుస్తకము పనికిరాదని భావించి దిద్దుబాటుకై ఉంచిన పుస్తకముల పెట్టెలో పారవేసితిని. అప్పుడు నేను ఒక షిల్లింగు ఇచ్చి ఆపుస్తకమును తీసికొంటిని. ఆపుస్తకము ఇంటికి కొంపోయి ఒకటిరెండు దినములలో చదివితిని. సింగ్సురీ గారి సమావేశమును జరుపు అందరికిని తెలిసినది. నేను ఉపన్యాసముల కొరకుగా మహాత్ముని చెంత చేరుచుండెను. ఆనాటినుండి నా మనస్సు మారిపోయెను.

నేను అపుస్తకమును చదివి నాక్షీణాంధకారమునకు కారణము తెలిసినది. నేను అనవసరమైన వస్తువులతో పడియుండిన కాలమును లేకపోతిని. ఆగ్రంథము నన్ను పూర్తిగా మార్చివేసినది. నేను వెల్లడింపజాలక పోతిని.

గాంధీజీ—అట్లయినచో నీ ఉద్యోగము నేమి చేసితివి? నీ జీవనము ఎట్లు గడుపుచున్నావు? ఒకవేళ షిల్లింగు సమ్పాదించుట కొరకేనా?

(సశేషము.)

(కింది శేష భాగము)

వారు కూడ పొగడుచున్నారు. సకల గాంధీజీ హిందూ మహాసభ్యులకు సభకు [illegible] తకు ప్రయత్నించుచున్నారు. బహుశా [illegible]. గాంధీ, ఆగాఖాను గారు గారలుగల ఒక ఉపసంఘము యీ సమస్యా పరిష్కారమునకు నియమించ బడవచ్చును.

సేనుగుప్తాగారి విదేశయాత్ర

కలకత్తా మాజీ మేయరు శ్రీ ఎం. సేనుగుప్తాగారు ఆరోగ్యముకొరకు 16 వ తేది యూరపు ఖండమునకు బొంబాయి నుండి బయలుదేరుచున్నారు. సర్దారు పటేలుగారు వీరిని బొంబాయిలో కలిసికొందురు. గుప్తాగారు ఇంగ్లండులో మహాత్మజీని కలుసు కొందురు.

దక్షిణాఫ్రికా వారి బంగారాలు

ఒక సంవత్సరములో దక్షిణాఫ్రికావారు 138500 పౌనుల విలువగల 6901000 [illegible] 20[illegible]700 పౌనుల [illegible] 8650 816000 సిగరెట్లు 39000 పౌనుల 63[illegible]9979 చుట్టలను భక్షించినారు.

ప్రపంచ నౌకా నిర్మాణము

లాయిడ్సు రిజిష్టరు గత సెప్టెంబరు నెలాఖరు వరకు ప్రపంచ నౌకా నిర్మాణమును గూర్చి యీ దిగువ లెక్కలు తెలుపుచున్నది:—ఇంగ్లండు ఐర్లండు 417000 టన్నుల బరువుగల స్టీమర్లు నిర్మించు చున్నారు. అమెరికా వారు 8[illegible]1000 టన్నుల ఫ్రాంసు 110900 టన్నుల ఇటలీ 169000 టన్నుల స్వీడను 121000 టన్నుల జర్మని 11[illegible]000 టన్నుల హాలండు [illegible] టన్నుల నౌకల నిర్మించు చున్నవి. ఈ నెలాఖరున ప్రపంచ మంతటను 82[illegible] టన్నుల నౌకలు నిర్మింపబడు చున్నవి. [illegible] 7[illegible]000 టన్నుల నౌకను నిర్మించుచున్నారు. [illegible] పెద్దది ప్రపంచమున లేదు.

చైనా జపాను వివాదము

ఈమధ్య చైనా జపానుల మధ్య కలిగిన వివాదఫలిత యుద్ధము నరికట్టుటకు నానాజాతి సమితి ప్రయత్నించుచున్నది. మధ్యవర్తి పరిష్కారము నకు సమితివారు అమెరికా వారిని ఆహ్వానించు చున్నారు.

స్పెయిను మంత్రి రాజీనామా

స్పెయిను రాజ్యాంగ పార్లమెంటు [illegible] మంత్రి [illegible] రాజ్యమును [illegible] తప్ప [illegible] స్వతంత్ర [illegible] [illegible] సభ్యుల [illegible] రాజీనామా [illegible] [illegible] చేయుచున్నది.

ఐర్లండులో నిర్బంధ ప్రయోగము

ఐర్లండు పార్లమెంటు [illegible] రాజ్ సభ 83-64 ఓట్లతో ఒక నిర్బంధ శాసనమును గావించినది. ఇది విస్తారముగా ప్రస్తుత ప్రభుత్వ వ్యతిరేకులగు [illegible] అణచివేయును. ఇది డివెలరా [illegible] వ్యతిరేకము అల్లరులు జరుగునని [illegible] ప్రభుత్వము వహించినది.

రైలు లైను గండ్లు పడుట.

ఉత్తర సర్కారులలో కోరమండల తీరమునం దు పెద్ద వానలు తుఫాను గాలి వీచినది. [illegible] రైలు లైను గండ్లుపడిపోయినవి. [illegible] పార్వతీపురము మధ్య లైను చాల [illegible] గంజాం మండలమున [illegible] టెలిఫోను తంతులు గూడ చెడినవి. [illegible] రైళ్ళు సరాసరి నడచుట లేదు.

మదరాసు గవర్నరు సంచారము

సెలవు తీసికొనుచు మదరాసు గవర్నరు స్టాన్లీ గారు భార్యా సమేతులై దక్షిణ మండలములందు సంచారము గావించుచున్నారు. [illegible] కొన్ని ప్రసిద్ధ భవనముల చేరిరి. [illegible] ప్రతిచోట వీరికి గొప్ప మర్యాదలు జరుగుచున్నవి.

చిటగాంగు హత్యలు

[illegible] మందికి శిక్షవిధింపబడినది. [illegible] పోలీసు [illegible] అహసనుల్లాగారిని చంపిన [illegible] విచారించిన [illegible] కేసు తీర్పు [illegible] త్వరలో చెప్పబడును.

సైనిక వ్యయము నాయకుల సంప్రదింపు

లండనులో [illegible] సైనిక [illegible] విచారించుటకు [illegible] గాంధీజీ [illegible] 2 [illegible] సంతృప్తి [illegible] సమావేశము [illegible].

మహాత్మునికి నూతన స్వాగతము

లండనులో [illegible] విద్యార్థులు [illegible] గొప్ప స్వాగత మొసంగిరి. ఇంత గొప్ప సన్మానమెప్పుడు గాని జరిగియుండలేదు. అందు గాంధీజీ భారతస్వరాజ్యమును బ్రిటీషువారా [illegible] లండనులో [illegible] గాంధీజీ [illegible] సభలలో తన అమృత ప్రవాహతుల్యమగు వాగ్ధోరణితో సభ్యుల ముగ్ధులగావించుచున్నారు.

చార్జి పెట్టకనే త్రోసి వేసినారు.

వెంకటగిరి తాలూకా [illegible] ఉపాధ్యాయుని వృత్తాంతము.

ఒక పాఠశాల ఉపాధ్యాయునికి ఏదరు పాఠశాల భవనము స్వంతదారుని వద్దనుండి అది అందులోను లోనికిరాని చ్చుటకు తమ కభ్యంతరము లేదని స్టేటు మెంటు వ్రాసియిచ్చెను. వెంటనే పంచా యతుదల పాఠశాల మూసి వేయుదు మని వ్రాసి పంపినారు. ఉపాధ్యాయులు పంచాయితుల ఉపాధ్యాయుని శిక్షించ వచ్చునుగానీ యీకారణమునకు పాఠశా లనే మూసి వేయుదు మని వ్రాస్తారు. నష్టము యెవరికో?

(కింది శేష భాగము)

[illegible] ఒప్పందమైన [illegible] వ్యక్తి [illegible] ఎట్టి [illegible] [illegible] ప్రజాపంచాయతి [illegible] గాంధీ మహాత్ముని [illegible] [illegible] ప్రతిన పట్టెను. [illegible] ప్రభుత్వమువారు [illegible] గ్రహించిరి.

అర్థిక దుస్థితి

—:౦:—

జమీందారుల కర్తవ్యము

(నెల్లూరు వెంకట్రామానాయుడు)

ప్రపంచమంతా ఆర్థిక దుస్థితిచే కల్లోలమై నిరంతరాందోళనమునకు గురియగుచున్నది. ఈదశాన్యస్థితిలో జమీందారి రైతు సంగతి చెప్పనేలా? అపరిమితములగు భారములచే నిరంతరము కలతచెందుచు తన స్వత్వము కోలుపోవుచున్నాడు. జమీందారీ గ్రామములలో నుండు రైతులకు సంబంధించిన కోర్టు వ్యవహారములను బట్టియే ఆ రైతుల స్థితి తెలియదగును. వారి దుస్థితిని గురించి వివరముగ చెప్పవలసినదేమున్నది! పూర్వము జమీందారులకును, రైతులకును పరస్పర సద్భావము కలిగి శాంతముగ నుండెను. రైతుల సుస్థితి గమనించుచుండెడివారు. గాని నేటి జమీందారులు కేవలము భోగలాలసులై తమ రైతుల కష్టసుఖములను గమనించక పాలనావిధానము నిర్వహించుచున్నారు. దృష్టితో చూచినయెడల రైతుల జీవితము కాలదన్ని దవ్వుకొని విత్తనములకైనను కొల్లగొట్టి తమ స్వార్థము కొఱకై విలాసములకు ఖర్చుచేయుచున్నారు. కాపుచేసేయు రైతుల జమీందారులయందుగల పూర్వమర్యాదలను తీసివేసి, కోర్టులలో నెక్కి దావాలుపై దావాలు వేసి స్వసంపాదనకై ప్రపంచమునకు ప్రజాభిప్రాయమును గౌరవమును విలువ లేకుండ చేయవలసినవారగు చున్నారు, ఇదివరకున్న శాంతము బంటిజమీందార్లకు రైతులపై కినిసి వారితో కలిసి మెలసి యుండుటకు బదులు హిరణ్యకశిపులవలెనే వారిని హింసించుచు తమ విలాసములకు వ్యతిరేక ప్రచారమునకు ధారపోయుచూ విస్తరించుచున్నారు. రైతుల పాత్రలో మన్నుకొట్టుచున్నారు. రైతుల వికారమైన జమీందారుల మొండికాలము నుంచి దనువు నిగ్రహించగలరు. ఈకారణమున రైతులకు, జమీందారులకు, యింట్లోపోతేవ్వరికీ జమీందారుని పొక్కసము బరాకతో చీట్లమొక్కలతో నింపుకొనవలసినదే గాని, ధనరాసులు చేరవు. యిప్పటివరకు రైతుల సకలకష్టములను భరించి జమీందారు సుఖజీవనమునకు లోటురానీయక శిస్తుల, ఖర్చులతోను చెల్లించుకొని తనకు తాగడు గంజిలేనిస్థితిలో దుర్భిక్షమగుచు దోపిడీల మలమల మాడుచుండుట చే జమీందారు రైతుల యెడల చేయవలసిన భాధ్యతలను గుర్తింపకున్నారు. ఇట్లే యింకకొన్ని దినములు (మాసములు గాదు) గడచిన రైతుల సర్వస్వము నాశనము విస్తరించకతప్పదు. కావున, రైతుల ఇక జమీందారుల గతియేమి? రైతులు నశించిరా వెంటనే జమీందారుల పొక్కసము ఖాళీకాకతప్పదు.

అందుచేత ప్రస్తుతము యున్న యీ అంశములను గమనించిన తరువాతనైనా జమీందారులు ఆలోచించవలెను. కొన్నిసార్లు ఎన్నికల సమయము రాగానే ప్రభుత్వము వారి దృష్టిని చెల్లించి మాటాడుట, తమ కోపమును చెల్లించుటలో జమీనాల, చరాస్థిని, జీలమొత్తములను ప్రభుత్వము వారు చేసినపెట్టుబడులతో జమీందారులు చింతించిలాభములేదు. ఇట్టి సర్వసంపదలు రైతుల రాశులే ఆ జమీందారుల తాతముత్తాతల వరకు పోగుచేసిన ధనమే. జమీందారుల సత్యవర్తనముతో స్థితిని బాగుచేయుట. మార్గమేమి? (1) వెంటనే యిప్పటివరకున్న బాకీలను తగ్గించి క్రొత్తగా తోడిపెట్టుట. (2) పంట నష్టము వచ్చినప్పుడు పాల్గొనుటకు తగ్గించవలెను ప్రతిసంవత్సరము తీసికొనుటలో ఖర్చుచేయుట. (3) పాడు తుట్టెలుపడిన గ్రామములకు నీటిసరఫరా గ్రామముల చెఱువులను బాగుచేయుట. (4) పశువుల మేత మేయుటకు, పాడుబడిన భూముల దారుణపరిస్థితిని కనిపెట్టి తినుబండారములు కల్పించుట. (5) ప్రభుత్వమువారి సహాయముతో యింకను జమీందారులు వ్యవసాయాభివృద్ధికై బ్యాంకులు స్థాపించుట. (6) రైతులకు వ్యవసాయపు వస్తువులకు అన్ని సౌకర్యములు కలిగించుట. (7) పెద్ద వారికిన్ని పద్ధతిప్రకారముగా విద్యనేర్పించుట మొదలగు చిల్లరసంస్కరణముల నైనా చేయుటవలన ఇక ఎక్కువగా తరగని పరిస్థితులేర్పడవు. ఆట్టిపరిస్థితులు ఏర్పడినచో రైతుల సహాయమును పొంది వారి కష్టసుఖముల విచారించి సంస్కరణములను వెంటనే పూరించవలెను. ఇట్టి కల్లోల సముద్రమునుండి తరించుట ముఖ్యము. ఇప్పుడు మీరు చెప్పిన కోటగానున్న దుష్టశక్తుల నుండి రక్షింపబడుదురు. జమీందారులు వ్యతిరేక ప్రచారముచే యెదురుదెబ్బ తినకుండ ఇతర దేశ చరిత్రలను చదివి తెలిసికొని, ఒకమాదిరి చక్కబరచి, అట్టి భయంకర కృత్యము మన దేశమునకు రాకుండా కాపాడుటకు జమీందార్లు తోడ్పడవలెను.

భారత దేశమున తేయాకు ఉపయోగము.

1930 లో ప్రపంచమున 1820 కోట్ల 160 లక్షల పౌనుల తక్కువ తేయాకును ఉపయోగించినను ఇంగ్లండులో 100 లక్షల పౌనులు ఎక్కువగ వాడిరి, కాని భారత దేశమున 200 లక్షల పౌనుల భేదము తక్కువయినది దీనికై తేయాకు ధరలు తగ్గించిరి.

స్వీకారము.

ఆంధ్రవీర పత్రికలు

(గ్రంథకర్త ఆంధ్ర కేసరిగారి కు బి. రా.

గృహలక్ష్మి సహాయ సంపాదకుడు.

వెల 0—9—0. దొరకుచోటు "గృహలక్ష్మి"

పోస్టుబాక్సు నెం| 763,

ఏగ్మూరు, మదరాసు.

ఈ చిన్న పుస్తకము నందు రుద్రమదేవి, నాయకురాలు, మల్లమాంబ మున్నగు తొమ్మండుగురి విఖ్యాత జీవితములు వర్ణింపబడియున్నవి. అందరును రాజ్యమేలిన తెలుగుదేశపు స్త్రీలు. దేశమునకై సర్వస్వము అర్పించిన నిరుపమాన త్యాగశీలురు, ధీరసంగ్రామ శౌర్యములను విజృంభించిన వారును గలరు గాన పుస్తకమునకు పురస్కార ఉచితమగునామకరణ మొనర్చి యుండిన మేలు.

పుస్తకమంతయు గ్రంథకర్తగారికి సహజమగు పటిమగల భావముతోనున్నది. శైలిసరళమ మన్యూను గంభీరము అవసరమగు సంగతుల తోలిక తో ముఖ్యములగు జీవితాంశముల విశ్వవ్యాప్తమగు కాంతితో దిద్దబడి ప్రకాశింపజేయ నైపుణ్యము ప్రతికథయందును ప్రస్ఫుటమగు ఆంధ్రవనితల పాలకోశలము రణకౌశలము, మంత్రాంగ నిపుణత, మాన సంరక్షణ ప్రయత్నము. త్యాగదీక్ష, వాక్శుద్ధి మొదలగు అంత్యపట్టు నామము లన్నియు నిరాడంబరముగ నిందు నిరూపింపబడియున్నవి. గ్రంథకర్తగారు భక్తాభేదము మనలో కొందరికి లేక పొందుట్యుయగాని నిన్న కుహాతి చరిత్రకారు నిర్లక్ష్యముతో వదలి వేసినను నైతము మనదేశపు పూర్వపు దౌన్నత్యము ప్రాశస్త్యము గలిగి విశదీకరింప బడిన నాటిజీవితములందు పరిపూర్ణము కాగలదు. ఈగ్రంథము తెలుగుపాఠకులకు నిప్పుడు పాఠశాలాధికారులు వెంటనే చేయదగినదని ప్రతి ఆంధ్రుడును, ముఖ్యముగ ప్రతి స్త్రీ చదువదగినది.

పాణకాపిచ్చిరెడ్డి.

గృహలక్ష్మి దశాదనంచిక

డాక్టరు కేసరిగారు పెంచిన దంపతుల గృహలక్ష్మి దశమ సంచిక మా కార్యాలయమునకు చేరినది. ఈ సర్వాంగ సుందర సంచికలో యీమాసపు సర్వము స్త్రీలవ్యాసములు ప్రకటించినారు. వ్యాసములు పన్నెండు ప్రస్తుతము ప్రతిగృహము నలంకరింప దగియున్నది. ఆంధ్రులు యీ పత్రికను బాగుగ పోషించుట విధి.

జమీందారి రైతులు

జిల్లాబోర్డు ఉదాసీనత

నెల్లూరు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారికి ఒక విజ్ఞాపనము.

నెల్లూరు జిల్లాబోర్డువారి పరిపాలన క్రింద జిల్లా అంతయును లోబడియున్నది. వీరికి వచ్చు రయితుల పన్నులో యెక్కువ మొత్తము రైతువారీ గ్రామముల కంటె జమీందారీ గ్రామ రయితుల వద్దనుండి వసూలు కాబడుచున్నది యీ జిల్లాలో జమీందారి గ్రామములు యెక్కువగా నుండుటచేత రయితువారీ గ్రామములకంటె జమీందారి గ్రామముల కిస్తు హెచ్చు అగుటచేత యెక్కువ మొత్తము రాబడుచున్నది. ఇట్లు జాస్తిగా జమీందారీ రైతుల నుండి వసూలు అగుచున్నను. మా కుపయోగ కార్యములు మాత్రం అతి స్వల్పముగా యున్నవి. ఈ విషయమును యేదైనా రెండు తాలూకాల పరిశీలించి నట్లైన స్పష్టపడ గలదు. కావలి తాలూకాయందు రైత్వారీ గ్రామములే నాటికి తోడ్పడి పాల్గొందురు. నెల్లూరు పేట డివిజన్ యందు రయితువారి గ్రామములు మా కేమి పడి గూడా లేవు, రెండు తాలూకాలలో జిల్లా బోర్డువారు చేయించిన పనులను చేయవద్దెంచిన పనులను సరిలోల్చి చూచినయెడల మాకు బాగుగుండు ఆక్రమములు స్పష్టము లౌ తెలుపగలవు

జిల్లాబోర్డువారికి సహాయమునకే లేవు,

రయిత్వారీ గ్రామములకున్ను జమీందారి గ్రామములకున్ను గలవ్యత్యాసములు చాలాయెక్కు ఇట్లు యేర్పడగలవు. అటు జమీందారీ గ్రామముల కంటే జిల్లా బోర్డువారు వారికి సదుపాయము పొత్తుగా లేనిదే చెప్పక తప్పదు. కావలి తాలూకా దక్షిణముగా జిల్లా 10 మైళ్లవరకు వ్యాపించియున్నది అట్లుండియు జిల్లాబోర్డువారికి మాత్రం లేదనిదే తోచినట్లున్నది బోర్డుపుట్టిన నాటి నుండి నేటివరకు బోర్డువారు యీ గ్రామములకు చేసిన సదుపాయము లొక్కటిన్ని లేదని నిస్సంకోచముగా చెప్పవచ్చును. జిల్లాబోర్డువారు వేయించిన రోడ్లుగాని త్రవ్వించిన బావులు, గుంటలుగాని, ఆస్పత్రులుగాని, స్కూళ్లుగాని మరియితర సదుపాయములుగాని పొత్తుగా యీ గ్రామములలో లేవు. పెద్ద పెద్ద గ్రామములకున్ను చేరికలు జాస్తిగా కలిగియున్న అప్పి గ్రామములకున్ను. ముందుగా సౌకర్యముల కల్పించవలెనను దృష్టి మాత్రమును బట్టి పరిశీలించినను కూడా కనుపడదు.

చేనిగుంట గ్రామము ఉపేక్షింపబడుట

చేనిగుంట గ్రామము జిల్లాలో సరాసరి గ్రామము కంటె మా దుర్గాలం గింత లు జాస్తి గ్రామము ఆన సంఖ్యగలదియున్ను అట్టియున్నది. చేరికలుగాడా పడారింతల యెక్కువగాయుండును. ఇట్టి గ్రామమునకు ఒక్క సౌకర్యమునైనను యుంచవన్నట్లు బోర్డు యోచించినట్లు తోచదు. ఈ వూరికి మారిపవ్య యందు మంచినీళ్ల బావిగాని కూడా ఆలేక పర్యాయములు రిపేరి చేయించవలెనని పిటీషనులు పెట్టుకొనియున్నము. తాలూకాబోర్డు వార్కి అనేక దానిని యేర్పాటు చేయుమని అనేక అర్జీలు పెట్టుకొని యున్నను గుంట రిపేరుగాని బోర్డువార్కి గాని తాలూకాబోర్డువారయినను మార్పు యుండలేదు. చేనిగుంట గ్రామము సాలుకు సుమారు 9 వేల కిస్తు చెల్లించుచుండినను ప్రతిఫలము మాత్రం పొత్తుగాలేదు, యిందువలన జిల్లా బోర్డువుంచినను మాకుమాత్రం పొత్తుగా నివ్వలేదు అనుచున్నది

కనీసపు కోర్కెలు.

జమీందారి రైతు పత్రిక విస్తృతము కోరు కనీసపు వాంఛలివి.

1. గవర్నమెంటు రయితులకులే జమీందారీ రయితుల క్వగసాయక పార పాక్కు సర్వముండవలెను.
2. చట్టమును మార్చించుటకు సహాయము చేయవలెను.
3. ప్రజాసభలు సెలక్టొల్పవలెను దివాను ఆధిక సంఖ్యాకులకు వాయిదా స్వంతంతస్తి నిదప్ప మింగర ఎన్నికలు సభా యాత్రము చేయవలెను. సభ అనుమతి లేనిదే దమ్మిడికైనా చెల్లించరాదు

వీటికి సమ్మతించనిచో

జమీందారి రైతు సంఘములు నిదురింపవు.

ఒక తాలూకాబోర్డు మెంబర్లుగాని, జిల్లాబోర్డు మెంబర్లుగాని వుండు గ్రామములో వారి వారికి కావలసిన సౌకర్యములు మాత్రం కావలసినంత చేసుకొని వున్నారు. ఈ గొడవలు చాలాయున్నవి. ఒక మెంబరు గ్రామానికి చేయించిన పనులంత మాత్రమైనా నెల్లూరు పేటకు దక్షిణంగాయుండు గ్రామముల కన్నిటికిని చేయించిన చాలును. మా గ్రామములలో నివసించు చక్కదేయునను మెంబరుగా యుండలేకపోవడమే దీనికి ముఖ్యకారణముగా యేర్పడుచున్నది. మాగోడును విచారించు వారేలేరు. మెంబర్లు వారి వారి సవుకర్యములను మాత్రం చూచుకొంటున్నారు. అందులో కొంతమంది కంట్రాక్టులను సంపాదించుకొని లాభపడుచున్నారు. మెంబరు యెట్టిలాభమును పొందకపోయినను మాత్రము మరచిపోయిరో అడు సుకొని తలచినను స్వలాభమునకై పాటు పడుచున్నారు అట్టి మెంబర్లతో చెప్పుకొని లాభము లేదని యిందుమూలముగా జిల్లాబోర్డు ప్రెసిడెంటు వారికి విన్నవించు కొనవలసియున్నది. మీరు ప్రెసిడెంటుగారి కటాక్షము గాన మాయందు కటాక్షముంచి మా ఇబ్బందులను విచారించి, మా గ్రామమునకు రిపేరిచేయించి, తాలూకాబోర్డు మెంబరును నియమించునట్లు యేర్పాటులేని తగ్గకుండ కట్టుగా చుడు అని ప్రెసిడెంటుగారు ప్రార్థించుచున్నాము.

చేనిగుంట గ్రామరయితులు.

(మూడవ పేజీ తరువాత)

లోక మహాసభ జరుపబడెను. అదివరకు కాంగ్రెసువారు తమకెదు మాటయున్న వారికి లోకటికి సభలలేదు. కాళేశ్వరరావు పంతులుగారు చాలావరకు పుర్వసంసిద్ధి కూర్చొనబోవు సమయమున మరలయేమి చేసిన జమీందారు గారి నవుకర్లును రాపానమత్తులైన వాలంటీర్లను త్రోసికొనివచ్చి ఆసనములో చేసి కుండు నటువంటి కాంగ్రెసు పెండాలు యొక్క తడికెలను చీపి వయిచి సభను భిభత్సము చేసి పెకలి పోయిరి దినముకూడ వెంకటగిరి జమీందారు గారి డిక్రీ యేజంటగు జూపల్లి వెంకట్రామారావుగారు. సబ్ ఇనస్పెక్టరుగారగు కృష్ణస్వామి పిళ్లేగారు కూడావచ్చియుండిరి ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘ కార్యదర్శిగారు యుపన్యసించునప్పుడే పోలీసువారు వుండియుగూడ నిటువంటి దొండగము జరుగుచుండ నింక యితరులు వచ్చియుపన్యసించునప్పుడు యెట్లుండునో చదవరులే తెలిసికొనిదరుగాక తిరుత్తని బొబ్బిలి మొదలగు ప్రదేశములలో జమీందారీ రయితు మహాసభలు నిర్విఘ్నముగా జరుగుచుండగా వెంకటగి జమీందారుగారు స్వల్పవిషయములో కూడజోక్యము కలిగించుకొని యిటువంటి దుండగములు చేయించుచుండుట హాస్యాస్పదముగదా?

(రెండవ పేజీ తరువాత).

అప్పుడప్పుడు ఆంధ్రరైతుల సంగతులను గురించి వినుచున్న కుతూహలపడుచున్నాను నా శేషకాలంలో నున్న చరమ అనుభవము పన్నుల నిరాకరణమునకే నా సాక్షి సాయంతం కొనకలరలూను, వీరికి నా సన్నద్ధులగుచో నా ఆశీర్వాదము లభించును. నిర్వికారము కావున నేటిబట్టి దినుంచి సంతోషముతో సర్వవిధములైన బోధిస్తుంచి రైతు పక్షంచు అదర్శము పదాహియనము లందించుకొనుడు.

విధేయుడు,

(సం) జవాహర్‌లాల్ నెహ్రూ

జనరల్ సెక్రెటరి.

ఆంధ్రజమీనుల గూర్చిన కొన్ని అంశములు.

ఆదాయము - పేష్కస్తుల వివరములు.

1889 వ ఫసలీలో జమీందారులవలన ప్రభుత్వమునకు వచ్చిన పేష్ కష్.

పర్లాకిమిడి	76,724	రు
విజయనగరము	424,8[illegible]6	,,
జయపురం	15,998	,,
బొబ్బిలి	88,458	,,
పీఠాపురము	3,63,732	,,
దేవరకోట	79,495	,,
వెంకటగిరి	3,68,734	,,
కార్వేటినగరము	1,78,842	,,
కాళహస్తి	1,72,982	,,
ఇతరజమీనులు	26,86,8[illegible]8	,,
ఆంధ్రదేశము మొత్తం	38,55,879	,,
చెన్నరాజధాని మొత్తం	49,93,867	,,

ఇందుదాహరించిన [illegible] జమీనులు మన ఆంధ్రదేశమునకు చెందిన [illegible] ఆదాయముల కలన చెల్లింపబడుచున్న మొత్తములగును. ఇంకను [illegible] అందుసమ్మతమై యుండవచ్చును.

ఆయా జమీందారులకు వచ్చుచున్న ఆదాయములుకూడా ఇటువివరించుచున్నాము.

1889 వ ఫసలీకి రాగలదని అంచనా వేయబడిన జమీందారుల ఆదాయము.

పర్లాకిమిడి	4,96,886	రు
విజయనగరము	20,16,819	,,
జయపూర్	12,02,027	,,
బొబ్బిలి	6,21,818	,,
పీఠాపురము	8,90,632	,,
దేవరకోట	2,82,868	,,
వెంకటగిరి	12,18,278	,,
కార్వేటినగరం	9,82,849	,,
కాళహస్తి	6,88,780	,,
ఇతర జమీనులు	1,45,91,524	,,
ఆంధ్రదేశ మొత్తము	1,10,98,767	,,
చెన్నరాజధాని మొ.	2,56,84,291	,,

ఇందుచేతనే ఆంధ్రదేశ జమీందారి విభాగము జాస్తిగలదని తెలియుచున్నది.

వెంకటగిరి తాలూకా రయితుల సుకిబంజరు ముజిరాలు.

సన్ 1336 లీ దేశకాటకములవల్ల చెరువులలోనీళ్లు లేకపోవుటచే ఎండిపోయినది. అప్పుడు శ్రీరాజాగారికి అర్జీలు పెట్టుకొన్నాము. అంతట శ్రీరాజాగారి తరపున అన్నగారి మామాహులకు శ్రీరాజాగారి తాలూకా అధికారులు వచ్చి తనిఖీలు చేసి రిమిషనులు ఇప్పిస్తామని చెప్పి అప్పట్లో రయితుల వల్ల రాసిచ్చినట్టుకు రాసుకొని పోయినారు. తర్వాత కొంతకాలం జరిగినది. అనగా సన్ 1338 లీ ఆఖరువరకు జరుగుతూవుండి ఆమధ్యకాలములోనే అనేక పర్యాయములు అర్జీలు మూలకముగానున్ను కుద్దుగానున్ను రిమిషన్ యివ[illegible]మనవి చేసుకున్నాము. తర్వా[illegible] ఆఖరులో యిప్పుడు రా[illegible]వర్తనము చేస్తూవుండే యిప్పటి [illegible]జాగారి రెండవకుమారులు యిప్ప[illegible]ర్మానం చేయుటకు కాలంలేదు. [illegible]బట్టి కుమారరాజాగారికి బెజవాడ [illegible]చందార్రెడ్డిగారికి కౌన్సిల్ ఓట్లు [illegible]వరకు వుత్తర్వు ప్రకారం ప్రాంశె[illegible]ట్లు వ్రాసియివ్వవలసినది తర్వాత తోసివేస్తాము అని వుత్తర్వు దయచేసినారు. తర్వాత కొంతరిపోర్టులు లేవని కొంతరయితు కసూరి అని యిట్టినెపములు పెట్టి కొంత మొత్తములు శ్రీరాజాగారి [illegible] వసూలుచేసి కొంత మొత్తములకు ఆయా రయితు బాకీ ఆయా రయితు వల్ల ప్రాంశరీనోటు వ్రాయించుకొన్నారు. అది మొదలు కొని 31-7-31 తేదివరకు ఘమూరు నూరు పర్యాయములకు పైగా తిరిగి చెప్పుకొన్నాము. యీరోజున మోపూరు కొండ్రెడ్డి, రామస్వామిరెడ్డి, కాసరం చెంచురెడ్డి, చాపలిపల్లె అమాస సుబ్బారెడ్డి, తీర్థంపాడు, పెట్లూరు గోవిందురెడ్డి, యింకా కొంతమంది యీతాలూకాలోని రయితులముచేరి యీరోజు పగలు 8 ఘంటల వరకు వారిసంస్థానములో మోటారు ఎక్కేటప్పుడు శ్రీరాజాగారి రెండవకుమారులతో మనవి చేసుకొనగా మీరాకు తోసివేసినాము రేపువుండండి మీపోర్నోట్లు వాపసు యిస్తాము అని వారు స్వంతముగా సెలవిచ్చినారు తర్వాత నిండా ఆశపడి ఎంతో ప్రీతితో కనిపెట్టుకొని వుండగా 1-8-31 తేది పగలు 8 ఘంటలకు వారి దర్శనమైనది. రేపువుండండిఅని మళ్ళి సెలవిచ్చినారు. తర్వాత 2-8-31 తేదిన ఉదయం 11 ఘంటలవరకు అన్నంనీళ్లు లేకుండా కనిపెట్టుకొని వుండగా కారు ఎక్కుటకు వచ్చినారు అప్పుడు మనవి చేసుకోగా యింకా పదిరోజులుకాని రన్నండి ఆలోచిస్తూవున్నాను అని సెలవిచ్చినారు. యిప్పుడు రయితులమీరాటింగులకు నష్టలకు పోయినారని నెపము పెట్టి దావాలు జరిపించవలెనని ఆలోచిస్తూయున్నారని తెలుస్తూవున్నది కాబట్టి యీ [illegible] సమ్మరి కోర్టువిచారణ కర్తలు యీపేద రయితుల మీద దయచూపవలసినదని ప్రార్థిస్తూయున్నాము

పెట్లూరు గోవిందురెడ్డి,

కాసరము చెంచురెడ్డి,

అధికార్ల రహస్యాలు

వసూలు అక్రమాలు

నేను పొదిలిలో ఒక చోటవుండగా రహస్యంగా అధికార్లను కొనుమన్న విషయం.


కొకర్ల గ్రామములో ఒకరైతు డిక్రీ బాపతు రు 3 లు కట్టవలసియున్నది. వసూలుకు రెవిన్యూ యిన్స్పెక్టరుకు వ్రాశారు పాపం వారు రు 4 లు వసూలుచేసి తాలూకాకు 3 రు పంపారు. ఒకరూపాయి తమవంతు లేవుంచుకొన్నారు తాలూకావారు జమరాబడిన రు 3 లు చెల్లు వేసుకోక నే తిరుగావారంటు పెట్టారు యీపాటికియిన్నీ వసూలు చేసి వుంటారేమో పాపం రయితు ఏమి చేస్తాడు. చద్దివట్టు యిచ్చుకోవలసిందే. కాకంటే అవిధేయుడై అయ్యాగారిచేతులలో చిక్కుంగిపోవలసిందే.

((లోకసంచారి))

విప్లవకారు లెవరు?



జమీందారుల ప్రభుత్వము పాలింపవలెను.



రయితులకు సంరక్షకులుగా యేర్పడవలసిన జమీందారులు రయితుల సంరక్షణార్థము వసూలు చేయు శిస్తును తమస్వంతఆస్తిగా భావించి రయితులకు సరియగు రక్షణ చేయక రయితుల దారిద్ర్యమునకు కారకులగు జమీందారులే విప్లవకారులుగాని, రయితులు కారు. రయితులకు నూతన జలాధారములు కల్పించుటకు వీలున్నను కల్పించక పాతవాటి సహితము మరమ్మతు సరిగా చేయనందున పంటలు, యెండి పోయినను రయితులను బాధించి శిస్తులను వసూలుచేయు జమీందారులే విప్లవకారులుగాని రయితులుకారు [illegible] పంటలు [illegible] చేయుచున్న ఉద్యోగుల [illegible] నను కష్టములర్పించవలసి కారణమైనను పన్నులు సరిగా చేయనందునను [illegible] కూటపున్నట్టు అనేకనందులకు చాలా కాలోర్డు మొదలు శాసనసభలవరకు తమకు ఓట్లను యివ్వక తప్పినందుకు అవిధేయులుగా భావించి అన్యాయముగా రయితుల హక్కులకు అడ్డముతగిలి చెరువులలోని నీరుత్రాగుటకు పయిరినీ పశువులను పోనియ్యక కంచెలకు పులవకట్టుకొమ్మన్నను కంచెలుయివ్వక పశువులను పోనివ్వక వంటచెరుకులకు తీర్వయిచ్చెదమని మొరపెట్టుకొన్నను అడవులలోకి ప్రవేశింపనివ్వక మాగాణి భూములకు శత్రువులుగా ప్రయోగించుకొను అడవులలోని ఆకుపుమడిఆకు కొనుకొనవివ్వక ఆటంకపరచినను, యిందులో యేసంవత్సరములలోకూడా దొరకక సహించుచుండు రయితుల మాగాణి భూములకు నీరుపారనివ్వక యిబ్బందులు కలిగించినను యిందుకు సహించిన వారిపై అన్యాయమైన క్రిమినల్ కేసులు బనాయింపుచేయించి తమఉద్యోగులచే అబద్ధపుసాక్ష్యము చెప్పించి రైతుల నన్యాయముచేయు జమీందారి పరిపాలన విప్లవకరమైనది కాని వీటిని కాపుకొనుటకు అహింసా సత్యములనే ఆధారము చేసుకొని కార్యసిద్ధిని బడయుటకు సత్యాగ్రహాందోళనతోనున్నా, ప్రభుత్వ సహాయముతోనున్నా, జమీందార్ల పరిపాలనలోని బాధలను అనుభవింపలేక జమీందార్ల పరిపాలనను నిర్మూలింపవలెనని కోరినందువలనే విప్లవకారులగుదురా, రయితులకు యీ కోర్కెగలుగుటకు కారకులగు జమీందారచర్యలకు యేమనవలయునో తెలియకున్నది రయితుల అభివృద్ధికి తీవ్రమయిన నిరోధము కలిగించు జమీందార్ల పరిపాలన తొలగించబడేగాని రయితు బాగుపడుటకు మార్గము కనుపించుటలేదు. సార్వభౌమునికి సయితము ఖర్చులకు తగినంత డబ్బుమాత్రమే యిచ్చుచుండ యీజమీందార్లు రయితులను పీడించి వసూలు చేయుధనమును వీరిస్వంతఆస్తిగా యేల భావించవలయునో తెలియకున్నది. యిన్నాళ్లూరమ స్వంతఆ[illegible]సుకొనిన వారిని నేడు తొలగించిన [illegible]వమేకి? అనునదియే ఆలోచించవలసి[illegible]యము.

వీరిఖర్చులకు కావలసినసరించి [illegible] మొత్తము భరణముయిచ్చి ప్రభుత్వ[illegible] స్వాధీనము చేసుకొని పరిశుద్ధ[illegible] పరిపాలన జరిపిననేతప్ప రయితులు [illegible] పడజాలరు యిప్పటికే చాలాఆలస్య[illegible] జరిగినది. యింకనైనను తగువిధము[illegible] ప్రయత్నము సలిపి ప్రభుత్వము వారికి రయితులు యిబ్బందులు వానముక[illegible]చి వెంటనే తన్నివారణప్రయత్నములు చేయనిదే రయితులుబాగుపడరు. యీ పద్ధతి యెంతమాత్రము విప్ల[illegible] రయితులవద్ద వసూలు చేసుకొనుద్రవ్యమంతయుతమ స్వంతమని భావించి రైతుల అభివృద్ధికిని స్వతంత్రతకును నిరోధములు కలిగించుటయేగాక దారిద్ర్యమునకు కారకులగుజమీందార్ల పరిపాలనను నిర్మూలించుట విప్లవమని వీరున్న వీరి అనుచరులున్నూ వీరికి బాకీలుపడి చెల్లించుకొలేక పోనివారైయుండు రయితులు వీరిపరిపాలనలో మాత్రుగా సంబంధములేనివారు తప్ప దీనికి వ్యతిరేకులు మరెవ్వరున్నూ లే[illegible] తప్పక సరిగా యీపద్ధతి మాత్రము[illegible] గియేతీరవలయును. గాంధిఇర్విన్ బడిగవరకు కాంగ్రెసు మహాసంస్థను సహితము కొంతవరకు విప్లవకరముయినదని వాకొనుచుండిరి. గాన విప్లవకరమును వినాశకరమును పీడాకరమును అగు జమీందారీ పరిపాలనను మాత్రము వెంటనే నిర్మూలించుటకు సర్వేశ్వరుడు తోడ్పడుగాక యని ప్రార్థించుచున్నాము

వేంకటగిరి సంస్థానరైతు.

వెంకటగిరి జమీందారీ నౌకర్లకు 6 నెలల జీతాలు ముట్టకుండుట



జమీందారీ ఉద్యోగులు కొద్దిస్వల్ప జీతగాండ్లు [illegible] ప్రతినెలకు ముట్టసన్న, పేదరైతుల, కొండి కొల్లగొట్టుటకు ప్రారంభించిరి. యిప్పటికి ఆరుమాసముల జీతాలు ముట్టలేదని నౌకర్లు అల్లాడుచుండగా [illegible] — 88 [illegible] ఆరుమాసములుగా జీతాలు ముట్టలేదని అడిగితే [illegible] ఆకారణంచేత పాపము అనేకులు కొంతసేపు కరణాలవెంట, కొంతసేపు గ్రామంలోని రయితుల కొంపల్లో పేదకేసి పొట్టనింపుకోవడం కొంత [illegible] అధికారులకు పేదకేసి [illegible] ఒక కరణాన్ని పీడించి [illegible] గుడ్డియున్నపోతు క్రయం [illegible] సమర్పించుకోవగా మిగిలిన [illegible] లో [illegible] కొంపగడుపు [illegible], ఒకజవాను.

కరణాల స్వల్పజీతములతోడు బత్తెం పత్తాలు యివ్వకనే, పిలా, కాగితాలు వారిని హెడ్ క్వార్టర్సులో పెట్టుకొని వారిచేత లెఖలు తయారుచేయించుటకేలము అక్రమము, ఆదిగూడా పూర్తిపోతుందేమో నని అధికారుల యిష్టప్రకారం కరణాలు [illegible] తప్పదు [illegible] జమీందారీ గ్రామాధికారుల సంఘమొకటి పెట్టుకోవలెనని సలహాయిచ్చాము [illegible] లేకపోతే గ్రామాధికార్ల బాధలు తీర్చజాలరు.

గూడూరు సూళ్ళూరుపేట ప్రాంతాల్లో ఉప్పుచేసుకొనుట నిరాకరించిరి

గాంధియిర్విన్ రాజీననుసరించి సముద్ర ప్రాంతమువారు ఉప్పుచేసుకోవచ్చును, ఉప్పు [illegible] పోవచ్చును, చుట్టుప్రక్క గ్రామములవారు వాడుకోవచ్చును, ఆ యాగ్రామములలో అమ్ముకోవచ్చునని యుండెను.

గూడూరు తాలూకా, సూళ్ళూరుపేట ప్రాంతమువారు పై షరత్తులను [illegible] చేసిరని ఉప్పు చేసుకొను అధికారమును ప్రభుత్వమువారు రద్దుచేసిరి.

ఈవిషయముపై నెల్లూరు కాంగ్రెసువారు మద్రాసు సాల్టు కలెక్టరుగారితో [illegible] జరుపుచున్నారు, ఫలితము [illegible].

సంపాదకుడు, ప్రకాశకుడు:— నెల్లూరు వెంకట్రామా [illegible], వెంకటేశ్వర విలాస ముద్రాక్షరశాలలో ముద్రితము, [illegible], నెల్లూరు.